సాక్షి నంద్యాల

శనివారం : 22 : ఏప్రిల్ : 2023



భ్రామరికి ఊయలసేవ

శ్రీశైలంటెంపుల్: భ్రమరాంబాదేవికి శుక్రవారం దేవస్థాన అర్చకులు శాస్త్రోక్తంగా ఊయలసేవ నిర్వహించారు. ఊయలలో స్వామిఅమ్మవార్లను ఉంచి పూజలను నిర్వహించారు.



గాలి వాన బీభత్సం

పాములపాడు: కొత్తపల్లి, పాములపాడులో శుక్రవారం సాయంత్రం వీచిన ఈదురుగాలులు, వర్షానికి రైతులు నష్టపోయారు. పంటఉత్పత్తులను కాపాడుకునేందుకు ఇబ్బందులు పడ్డారు.



18న 'అన్నీ మంచి శకునములే'

కర్నూలు కల్చరల్: అన్నీ మంచి శకునములే.. సినిమాను మే 18న విడుదల చేస్తున్నట్లు దర్శకురాలు నందిని రెడ్డి తెలిపారు. సినిమా హీరోహీరోయిన్లు సంతోష్ శోభన్, మాళవిక నాయర్‌తో కలసి శుక్రవారం ఆమె కర్నూలులో వివరాలను వివరించారు.

నల్లమలకు రక్షణ వలయం

- అటవీ సంపద, వన్యప్రాణుల సంరక్షణకు ప్రత్యేక చర్యలు
- సమీప గ్రామాల్లో గస్తీ ముమ్మరం
- పకడ్బందీగా అటవీ సిబ్బంది విధులు
- కొరియర్ వ్యవస్థ నేటికీ పటిష్టం
- ఏడాదిలో 32 కేసుల్లో 38 మంది అరెస్టు



నంద్యాల(రూరల్): జీవ వైవిధ్యానికి ఆలవాలంగా నిలిచిన నల్లమల అటవీ సంరక్షణకు అధికారులు రక్షణ వలయం ఏర్పాటు చేశారు. ఎంతో విలువైన వృక్ష, జంతు సంపదను కాపాడేందుకు నిఘా కట్టుదిట్టం చేశారు. నంద్యాల జిల్లాలో 3.10 లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో అటవీ ప్రాంతం ఉండగా నల్లమల అడవి 2.30 లక్షల హెక్టార్ల విస్తరించడం విశేషం. కొత్తపల్లె, ఆత్మకూరు, వెలుగోడు, బండిఆత్మకూరు, మహానంది, శిరివెళ్ల, రుద్రవరం, ఆళ్లగడ్డ, చాగలమర్రి తదితర మండలాల్లో నల్లమల అటవీ ప్రాంతం ఉంది. కాగా సమీప గ్రామాల్లో కొందరు వేటగాళ్లు వన్యప్రాణులను వేటాడటం, స్మగ్లర్లు అటవీ సంపదను కొల్లగొడుతున్నారు. గిరిజన గూడేలు, సమీప గ్రామాలను ఎంపిక చేసుకొని నిరంతరం వన్యప్రాణులను సంహరిస్తున్నారు. జింకలు, దుప్పులు, కణతులు, కుందేళ్లు, అడవి పందులకు రాత్రి వేళ ఉచ్చులేసి వేటాడుతున్నారు. ఈ ఉచ్చుల్లో ఒక్కోసారి పెద్దపులులు, చిరుతలు పడి మృత్యువాత పడిన సంఘటనలు కూడా ఉన్నాయి. దీంతో అటవీ అధికారులు నల్లమల చుట్టూ గస్తీ ముమ్మరం చేసి రక్షణ వలయం ఏర్పాటు చేశారు. జిల్లా అటవీ శాఖ పరిధిలోని నల్లమల అటవీకి సంబంధించి 10 రేంజ్ కార్యాలయాలు (బండిఆత్మకూరు, గుండ్లబ్రహ్మేశ్వరం, నంద్యాల, చెలిమ, రుద్రవరం, శ్రీశైలం, ఆత్మకూరు, వెలుగోడు, బైర్లూటి, నాగాటూరు) ఉన్నాయి. వీటి పరిధిలో 10 మంది రేంజ్ అధికారులు, 8 మంది డిప్యూటీ రేంజ్ అధికారులు, 36 మంది సెక్షన్ అధికారులు, 76 మంది బీట్ అధికారులు ఉన్నారు. వేటగాళ్ల ఆగడాలను అరికట్టేందుకు అభయారణ్యంలో సీసీ కెమెరాలతో నిరంతర నిఘా ఏర్పాటు చేశారు. ఏ మాత్రం కదలికలు కనిపించినా అదుపులోకి విచారిస్తున్నారు. మరో వైపు కొరియర్ వ్యవస్థను మరింత పటిష్టం చేశారు. ఏ మాత్రం అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే సమాచారం అందించేలా ఏర్పాట్లు చేసుకున్నారు. జిల్లా అటవీ శాఖ కార్యాలయం పరిధిలో ఏడాది కాలంలో 38 మంది వేటగాళ్లను అరెస్టు చేసి, దాదాపు 5.04 లక్షల అపరాధ రుసుం విధించారు. రుద్రవరం పరిధిలో 9 కేసుల్లో 11 మంది, శిరివెళ్ల పరిధిలో 6 కేసుల్లో 8 మంది, మహానంది పరిధిలో 2 కేసుల్లో ఆరుగురు, బండిఆత్మకూరు పరిధిలో 2 కేసుల్లో ఒకరిని, వెలుగోడు పరిధిలో 4 కేసుల్లో ఐదుగురిని, ఆత్మకూరు పరిధిలో 5 కేసుల్లో ముగ్గురిని, చాగలమర్రి పరిధిలో 4 కేసుల్లో నలుగురిని అరెస్టు చేశారు. జిల్లాలోని నల్లమల అటవీ శాఖ పరిధిలో మొత్తం 32 కేసుల్లో 38 మందిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపారు. రాత్రి వేళ అటవీశాఖ సిబ్బంది గస్తీని పెంచారు. అటవీ ప్రాంతంలోకి ఎవ్వరూ వెళ్లకుండా చెక్ పోస్టులు ఏర్పాటు చేశారు.

ఎర్రచందనం దొంగలకు చెక్..

గత తెలుగుదేశం ప్రభుత్వంలో ఎర్రచందనం యథేచ్ఛగా తరలిపోయింది. గత పాలకుల అండతో ఎర్రచందనం ముఠా పెట్రేగిపోయింది. నల్లమలలో చాగలమర్రి, రుద్రవరం రేంజ్ పరిధిలో విస్తారంగా ఉండే ఎర్ర చందనం దుంగలను విదేశాలకు తరలించి సొమ్ము చేసుకున్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఎర్రచందనం దొంగల ఆగడాలకు అడ్డుకట్ట పడింది. రాష్ట్ర ప్రభుత్వం అటవీ చట్టాలను పకడ్బందీగా అమలు చేస్తుండటంతో ఎర్రచందనం దొంగలు అటవీలోకి అడుగు పెట్టలేకపోతున్నారు. అటవీ అధికారుల రక్షణ వలయం దాటేందుకు జంకుతున్నారు.

నల్లమల పరిధిలో ముఖ్య ఘటనలు..

- గత నెల 9వ తేదీ వెలుగోడు అటవీశాఖ పరిధిలో జింకలను వేటాడానికి వెళ్లిన ముగ్గురిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.
- ఆళ్లగడ్డ మండల పరిధిలో 2022 మే 21వ తేదీన 10 ఎర్రచందనం దుంగలు స్వాధీనం చేసుకొని 11 మందిని అరెస్టు చేశారు.
- రుద్రవరం రేంజ్ పరిధిలో 2022 జూన్ 13వ తేదీన పులిని చంపి చర్మాన్ని విక్రయించిన ముఠాలో ముగ్గురిని అరెస్టు చేశారు.
- మహానంది అటవీ రేంజ్ పరిధిలో గతేడాది రూ. లక్షలు విలువ చేసే వెదురు బొంగులను అక్రమంగా తరలిస్తుండగా అటవీ అధికారులు స్వాధీనం చేసుకుని ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేశారు.
- గతేడాది ఆగస్టులో అటవీ నుంచి దారి తప్పి వచ్చిన రెండు దుప్పిలను బంధించిన ఓ వ్యక్తిని మహానంది రేంజ్ అధికారులు అరెస్ట్ చేశారు.
- తొమ్మిది నెలల క్రితం ఆళ్లగడ్డ మండలం బీచ్‌పల్లె సమీపంలో విషపు ఆహారం తిని ఒక ఎలుగుబంటి మృతి చెందటంతో అటవీ అధికారులు దర్యాప్తు చేస్తున్నారు.



అరెస్టు అయిన ఎర్రచందనం దొంగలతో ఫారెస్ట్ అధికారులు (ఫైల్)

రైతుల్లో అవగాహన కల్పిస్తున్నాం



అటవీ జంతుల బారి నుంచి పంటలను రక్షించుకునేందుకు రైతులు ఉచ్చులు, విద్యుత్ తీగలు ఏర్పాటు చేయకుండా అవగాహన కల్పిస్తున్నాం. వన్యప్రాణులు పంటకు నష్టం కలిగిస్తే అటవీ శాఖ నుంచి పరిహారం అందేలా చూస్తున్నాం. వేసవిలో ఆహారాన్వేషణ, నీటి కోసం బయటకు వచ్చే పులులు, ఎలుగుబంట్లు తిరిగి అటవీలోకి వెళ్లేలా చర్యలు తీసుకుంటున్నాం.

– శ్రీపతి నాయుడు, రేంజర్, రుద్రవరం

అటవీ చట్టాలను ఉల్లంఘిస్తే జైలు



అటవీ చట్టాలను పకడ్బందీగా అమలు చేస్తున్నాం. అటవీలో ఏ చిన్న జంతువుకు హాని కల్గించిన జీవితాంతం జైల్లో ఉండాల్సి ఉంటుంది. ఇప్పటికే అటవీ సమీప గ్రామాలకు అవగాహన కల్పించాం. వన్యప్రాణులను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంది. అటవీ జంతువులు కనిపిస్తే ఎవరూ చంపవద్దు. జీవ వైవిధ్యాన్ని కాపాడాలి. అధికారుల అనుమతి లేకుండా అడువుల్లోకి ఎవ్వరూ వెళ్లకూడదు.

– వినీత్‌కుమార్, జిల్లా అటవీ శాఖ అధికారి, నంద్యాల

నేడే ఈద్–ఉల్–ఫితర్

- నెల వంక దర్శనంతో ముగిసిన రంజాన్
- ఈద్ నమాజ్‌కు ఏర్పాట్లు పూర్తి



నంద్యాల ఈద్గాలో టెంట్లు వేసిన దృశ్యం

నంద్యాల(వ్యవసాయం): పవిత్ర రంజాన్ మాసం ముసిగింది. శవ్వాల్ నెల ప్రారంభ సూచికగా శుక్రవారం సాయంత్రం నెలవంక దర్శనంతో 'చాంద్ దిఖ్ గయా.. కల్ హి ఈద్ హై. ఈద్ ముబారక్' అంటూ కొందరు ముందస్తు శుభాకాంక్షలు చెప్పుకున్నారు. శనివారం ఈద్ ఉల్ ఫితర్ పండుగ జరుపుకునేందుకు ముస్లిం మత పెద్దలు ప్రకటన చేశారు. దీంతో ముస్లింలు పండగను ఎంతో ఉత్సాహంతో జరుకునేందుకు సిద్ధమయ్యారు. ఈదుల్ ఫితర్ సందర్భంగా నిర్వహించే నమాజ్‌కు జిల్లాలోని ఈద్గాల వద్ద ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈద్గాహ్‌లతో పాటు పలు మసీదుల్లో నిర్వాహకులు అందుకు తగ్గ సౌకర్యాలు కల్పించారు. నంద్యాల పట్టణంలో భీమవరం రస్తాలోని అల్‌పుర్‌ఖానా ఈద్గా, ఎస్ఆర్‌బీసీ ఈద్గా, శాంతిరాం మెడికల్ కళాశాల వద్ద ఉన్న సున్ని మసీద్ ఈద్గా, బొమ్మలసత్రం ఈద్గా, సాయిబాబానగర్‌లోని ఈద్గా, నూనెపల్లె ఈద్గాల్లో ముస్లింలు శనివారం పెద్ద ఎత్తున ప్రార్థనలు చేసుకోవడానికి సర్వం సిద్ధం చేశారు. ఈద్గాలో ఇబ్బందులు లేకుండా మున్సిపల్ అధికారులు, విద్యుత్‌శాఖ అధికారులు, పోలీస్ శాఖ అధికారులు, ఫైర్ సిబ్బంది పరిశీలించి పలు సూచనలు ఇచ్చారు. అల్‌పుర్‌ఖానా ఈద్గా మౌలానా మహమ్మద్ సందాని మాట్లాడుతూ ముస్లింలు నెల రోజుల పాటు ప్రత్యేక ఉపవాస దీక్షలు చేశారన్నా రు. ఈదుల్ ఫితర్‌కి నమాజ్‌కు పట్టణంలోని ముస్లింలు దాదాపు 25 వేల మంది హాజరవుతారన్నారు. వీరందరికీ తాగునీరు, శామియానాలు, కార్పెట్లు వేయించామన్నారు. ప్రత్యేక ప్రార్థనలు ఉదయం 9.30 నుంచి 10.30 వరకు మహమ్మద్ ప్రవక్త బోధనలు, సందేశాలు, ఉపన్యాస కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నిర్వహకులు తెలిపారు. ఈద్గాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తుగా ఎస్పీ రఘువీర్‌రెడ్డి ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.

న్యూస్‌రీల్

25 లోగా పాఠశాలల్లో చేరాలి

నంద్యాల(సిటీ): ప్రైవేట్ పాఠశాలల్లో ఉచిత ప్రవేశాల కింద ఎంపికైన విద్యార్థులు ఈనెల 25వ తేదీలోగా చేరాలని డీఈఓ అనురాధ సూచించారు. వెనుకబడిన వర్గా లకు చెందిన వారి పిల్లలకు కార్పొరేట్, ప్రైవేటు పాఠశాలలో 25 శాతం సీట్లను కేటాయించగా అర్హులను ఎంపిక చేసి వివరాలను జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఉంచామన్నారు. ఎంపికైన విద్యార్థులు గడువులోగా ధ్రువపత్రాలతో పాఠశాలలో చేరాలని, లేని పక్షంలో అడ్మిషన్లను రద్దు చేస్తామన్నారు.

రెండేళ్లకే అద్భుత ప్రతిభ



ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్ పతకాలతో అయాన్

నంద్యాల(సిటీ): పిట్ట కొంచెం.. కూత ఘనం అన్నట్లుగా రెండేళ్ల బాలుడు అద్భుత ప్రతిభ చాటుతున్నాడు. నంద్యాల పట్టణం అష్టలక్ష్మి ఆలయం ప్రాంతానికి చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజినీరు దంపతులు సేవలా శివ, స్వప్నికల కుమారుడు మోక్ష అయాన్ ఎందరో జాతీయ నాయకులు, వివిధ రకాల జంతువులను గుర్తించడంతో పాటు వివిధ శబ్దాలను అనుకరిస్తూ అందరినీ అబ్బురపరుచుతూ ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ నుంచి పతకాన్ని అందుకున్నాడు. శుక్రవారం మోక్ష అయాన్ వివరాలను ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ అఫీషియల్ వెబ్‌సైట్‌లో పొందుపరచిన సందర్భంగా తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తమ కుమారుడు ఏ నుంచి జెడ్ వరకు ఆంగ్ల అక్షరాలు, జాతీయ చిహ్నాలు, 16 జంతువుల శబ్దాలను అనుకరించడం, 7 పక్షులను, 12 వాహనాలను గుర్తించడం, 12 రంగులు, 12 ఆకారాలు, 2 వృత్తులు, సంఖ్యలను గుర్తించినందుకు ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్‌ను సొంతం చేసుకున్నాడని తల్లిదండ్రులు తెలిపారు.

ప్లంబర్, సర్వేయర్ కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

డోన్ టౌన్: త్వరలో ప్రారంభమయ్యే అసిస్టెంట్ ప్లంబర్, సర్వేయర్ కోర్సులు రెండవ బ్యాచ్‌కు సంబంధించి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు అసిస్టెంట్ డైరెక్టర్ సంతోష్, జిల్లా ఉపాధి అధికారి ప్రతాప్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్లంబర్ కోర్సుకు 10వ తరగతి పాస్ లేదా ఫెయిల్, సర్వేయర్ కోర్సుకు పది పాసైన వారు మాత్రమే అర్హులన్నారు. 16 సంవత్సరాల నుంచి 45 సంవత్సరాల వయస్సు లోపు వారు అర్హులన్నారు. మరిన్ని వివరాలకు 766182864, 8297234474ను సంప్రదించాలన్నారు.

దూర విద్య ప్రవేశాలకు దరఖాస్తులు

కర్నూలు సిటీ: 2022–23 విద్యా సంవత్సరం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో బీఎడ్ ప్రవేశ పరీక్షకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆ యూనివర్సిటీ రీజినల్ కో–ఆర్డినేటర్ డాక్టర్ సునీల్ కన్నా తెలిపారు. ఏదైనా డిగ్రీతో పాటు, ఎన్‌సీటీఈ ద్వారా గుర్తింపు పొందిన టీటీసీ/డీఈడీ/హెచ్‌పీటీ/టీపీటీ పూర్తి చేసిన అభ్యర్థులు దరఖాస్తుకు అర్హులన్నారు. ప్రవేశ పరీక్ష ఆన్‌లైన్‌లో కంప్యూటర్ ఆధారితంగా తెలుగు మీడియంలో ఉంటుందని, ఆసక్తి ఉన్న అభ్యర్థులు www.braouonline.in వెబ్‌సైట్‌లో వచ్చే నెల 2వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. జూన్ 6న ప్రవేశ పరీక్ష నిర్వహిస్తామన్నారు.

ఆర్టీసీ విలీనం ఘనత సీఎం జగన్‌దే

- ఉద్యోగులు సమన్వయంతో ఆర్టీసీని లాభాల్లోకి తేవాలి
- ఎంపీ పోచా, ఎమ్మెల్యే కాటసాని, ఆర్టీసీ చైర్మన్ మల్లికార్జునరెడ్డి, జెడ్పీచైర్మన్ ఎర్రబోతుల
- కోవెలకుంట్ల నూతన బస్టాండ్ ప్రారంభం



ఆర్టీసీ బస్టాండ్‌ను ప్రారంభిస్తున్న ఎంపీ పోచా, ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, ఆర్టీసీ చైర్మన్ మల్లికార్జునరెడ్డి తదితరులు

కోవెలకుంట్ల: ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని నంద్యాల ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఆర్టీసీ చైర్మన్ మల్లికార్జునరెడ్డి పేర్కొన్నారు. దాదాపు 40 ఏళ్ల క్రితం కోవెలకుంట్లలో నిర్మించిన ఆర్టీసీ బస్టాండ్ శిథిలావస్థకు చేరుకోవడంతో అదే స్థానంలో రూ. 55 లక్షలతో నిర్మించిన నూతన బస్టాండ్‌ను శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఎంపీ, ఆర్టీసీ చైర్మన్, బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, ఏపీ ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ కర్రా గిరిజా హర్షవర్ధన్‌రెడ్డి, ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గోపినాథ్‌రెడ్డి, రీజినల్ మేనేజర్ శ్రీనివాసులు, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి కర్రా హర్షవర్ధన్‌రెడ్డి, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ బీవీ నాగార్జునరెడ్డి, మేజర్ గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ జీసీఆర్ సూర్యనారాయణరెడ్డి, తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీ, ఆర్టీసీ చైర్మన్ మాట్లాడుతూ దేశంలో ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసిన ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అన్నారు. పాదయాత్రలో ఆర్టీసీ కార్మికుల కష్టాలను స్వయంగా తెలుసుకున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి రాగానే ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసి 53 వేల మంది ఆర్టీసీ కుటుంబాలకు అండగా నిలిచారన్నారు. ఏడాదిన్నర కాలంలో రాష్ట్రంలో 3,700 కొత్త బస్సులు కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని ఆర్టీసీ చైర్మన్ మల్లికార్జునరెడ్డివెల్లడించారు. ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధికి సమ ప్రాధాన్యత ఇస్తోందన్నారు. కోవెలకుంట్ల ఆర్టీసీ బస్టాండ్ పూర్తిగా శిథిలావస్థకు చేరుకుని పెచ్చులూడి ప్రమాదాలు జరిగాయన్నారు. ఈ విషయాన్ని ఆర్టీసీ చైర్మన్, ఎండీ దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించి వెంటనే రూ. 55 లక్షల నిధులు మంజూరు చేశారన్నారు. ప్రజారవాణా వ్యవస్థను మరింత పటిష్టం చేసేందుకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటోందన్నారు. ఎండీ ద్వారక తిరుమలరావు మాట్లాడుతూ ఆర్టీసీ ఉద్యోగులకు ప్రతి నెలా రూ. 250 కోట్లను వేతనాల రూపంలో అందజేస్తున్నామన్నారు. ప్రభుత్వం ఉద్యోగులపై నమ్మకంతో ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసిందని, సంస్థను లాభాలబాటలో పయనింపజేసేందుకు బాధ్యతతో పనిచేయాలన్నారు. ఆర్టీసీ ఆదాయం పెంచేందుకు ఆయా డిపోల పరిధిలో ఉన్న ఖాళీ స్థలాలకు పారదర్శకంగా టెండర్లు నిర్వహించి 33 సంవత్సరాలకు లీజుకు ఇస్తున్నామన్నారు. ఉద్యోగుల పెండింగ్ బకాయిలు చెల్లించేందుకు కృషి చేస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

అల్లాహ్ అనుగ్రహం పొందాలి

నంద్యాల: పవిత్ర రంజాన్ పర్వదినం సందర్భంగా శనివారం ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేసి అల్లాహ్ అనుగ్రహం పొందాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఎస్‌బీ అంజాద్ బాషా, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథరెడ్డి, జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ శామూన్, ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాషా, స్థానిక ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి, జిల్లా ఎస్పీ కే రఘువీర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ నిశాంతి, మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నిసా తదితరులు సంయుక్తంగా శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలో ముస్లిం మైనార్టీలకు వారు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ పవిత్ర రంజాన్ మాసములో రంజాన్ ప్రార్థనలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవడం, దానధర్మాలు చేయడం, చెడును త్యజించడం విశ్వమానవాళికి సేవ చేయడం తదితర బోధనలు ఖురాన్‌లో స్పష్టంగా ఉన్నాయన్నారు. ముస్లిం మైనారిటీల అభ్యున్నతికి, ఆర్థిక అభివృద్ధికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారన్నారు.

టీడీపీ ఎంపీటీసీ కుటుంబానికి రూ. 2లక్షల మేర లబ్ధి

- పార్టీలకతీతంగా పాలనకు ఇదే నిదర్శనం
- ఎమ్మెల్యే తొగురు ఆర్థర్



ఎంపీటీసీ ఈడిగ గౌరమ్మ కుటుంబీకులకు సంక్షేమ పథకాల బుక్‌లెట్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే తొగురు ఆర్థర్

పగిడ్యాల: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని, ఇందుకు టీడీపీకి చెందిన ఎంపీటీసీ కుటుంబమే నిదర్శనమేనని నందికొట్కూరు నియోజకవర్గ ఎమ్మెల్యే తొగురు ఆర్థర్ పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని లక్ష్మాపురం గ్రామ పంచాయతీలో గడప గడపకూ మన ప్రభుత్వం, జగనన్నే మా భవిష్యత్.. మా నమ్మకం జగన్' కార్యక్రమాన్ని సంయుక్తంగా నిర్వహించారు. ఉదయం 9.30 గంటలకు ప్రారంభమైన గడప గడపకూ మన ప్రభుత్వ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాల అమలు బుక్‌లెట్‌లను పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన టీడీపీ ఎంపీటీసీ ఈడిగ గౌరమ్మ కుటుంబానికి దాదాపు రూ. 2 లక్షల మేర లబ్ధి చేకూరిందని వెల్లడించారు. ఆమె కుటుంబానికి ఇప్పటి వరకు వైఎస్సార్ ఆసరా కింద రూ. 31,088, ఇన్‌పుట్ సబ్సిడీ రూ. 12,500, వైఎస్సార్ సున్నా వడ్డీ (డ్వాక్రా గ్రూపు) రూ. 3,862, వైఎస్సార్ పింఛన్ కానుక రూ.19,250 వైఎస్సార్ రైతు భరోసా రూ.40,500 మొత్తం రూ. 1,07,200 అందిందన్నారు. అలాగే ఆమె కుమారుడు కుమారుడు నాగార్జునగౌడ్‌కు వైఎస్సార్ రైతు భరోసా కింద రూ. 33,000, అమ్మ ఒడి రూ. 29,000, వైఎస్సార్ సున్నావడ్డీ (డ్వాక్రా గ్రూపు) 4,465, వైఎస్సార్ ఆసరా 25,532, వైఎస్సార్ సున్నావడ్డీ (రైతు) 3,203 మొత్తం రూ. 95,200 అందిందన్నారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి లక్ష్యమన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకటరమణ, తహసీల్దార్ భారతి, నందికొట్కూరు రూరల్ సీఐ సుదాకర్‌రెడ్డి, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.



ప్రకృతి వ్యవసాయంతో నేల ఆరోగ్యం


పోస్టర్లను విడుదల చేస్తున్న వ్యవసాయాధికారులు

కర్నూలు(అగ్రికల్చర్): ప్రకృతి వ్యవసాయాన్ని చేపట్టి నేల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక చొరవ తీసుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి పీఎల్ వరలక్ష్మి తెలిపారు. శుక్రవారం మద్దూరునగర్‌లోని ప్రకృతి వ్యవసాయం జిల్లా ప్రాజెక్టు మేనేజర్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దశాబ్దాల తరబడి వ్యవసాయంలో రసాయనాలు వాడుతుండటంతో నేల ఆరోగ్యం దెబ్బతింటోందని, పర్యావరణానికి కూడా హాని కలుగుతోందన్నారు. భూమి ఆరోగ్యాన్ని బాగు చేసేందుకు రైతులు ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారించాలని పేర్కొన్నారు. స్వయం సహాయక సంఘాల మహిళలతో కిచెన్ గార్డెన్స్, పెరటితోటలను అభివృద్ధి చేయించాలని సూచించారు. ప్రకృతి వ్యవసాయం వల్ల కలిగే ఉపయోగాలపై అవగాహన కల్పిస్తూ గ్రామాల్లో పెద్ద ఎత్తున ర్యాలీలు చేపట్టాలన్నారు. ఏడాది పొడవునా భూమిపై పంటలు ఉండే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. ప్రకృతి వ్యవసాయానికి సంబంధించిన పోస్టర్లను విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో డీపీఎం చంద్రశేఖర్, కన్సల్టెంటు లక్ష్మయ్య, ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ సందీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



కిడ్నాప్ కేసులో ముగ్గురు అరెస్ట్

డోన్ టౌన్: తండ్రి, కుమారుడి ఆస్తి వివాదంలో మధ్యవర్తులుగా ఉండి కిడ్నాప్‌నకు పాల్పడి బెదిరించిన కేసులో ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఎస్‌ఐ శరత్‌కుమార్ శుక్రవారం తెలిపిన వివరాల మేరకు కొత్తపేటకు చెందిన వినోద్ కుమార్, అతని తండ్రి బుక్‌స్టాల్ కుమార్ మధ్య ఆస్తి వివాదం ఉంది. పట్టణంలోని రాసిపోగుల కిరణ్‌కుమార్, సూర్యతేజ, ఆవులదొడ్డికి చెందిన పెద్దపోగుల ప్రసాద్.. బుక్‌స్టాల్ కుమార్ తరఫున మధ్యవర్తులు ఆస్తి వివాదంలో జోక్యం చేసుకున్నారు. గతేడాది డిసెంబర్ 28వ తేదీన వినోద్‌కుమార్, అతని భార్య ప్రవంతి, కుమార్తె దీక్షితను కిడ్నాప్ చేసి బెదిరించి తండ్రి ఆస్తిలో ఎలాంటి సంబంధం లేదని రాయించి సంతకాలు చేయించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసిన పోలీసులు మధ్యవర్తులుగా ఉన్న ముగ్గురిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపారు.

మతి స్థిమితం లేని బాలిక అదృశ్యం


రాజేశ్వరి (ఫైల్)

వెల్దుర్తి: మండల పరిధిలోని గువ్వలకుంట్లకు చెందిన 16 ఏళ్ల బొందలి రాజేశ్వరి వారం రోజుల క్రితం నుంచి కనిపించడం లేదని బాలిక తల్లి బొందల కాశమ్మ శనివారం పోలీసులను ఆశ్రయించారు. ఇంటి నుంచి వెళ్లే సమయంలో తన కుమార్తె ఎర్ర గౌన్ వేసుకుందని, ఆచూకీ తెలిసిన వారు 9059897237కు సమాచారం ఇవ్వాలని కోరారు.

కేఈ అనుచరులకు టీడీపీ షాక్!

- పార్టీ నుంచి ఇద్దరి సస్పెన్షన్

డోన్: రాష్ట్ర మాజీ ఉపముఖ్యమంత్రి కేఈ కృష్ణమూర్తి, మాజీ మంత్రి కేఈ ప్రభాకర్ ముఖ్య అనుచరులను ఇద్దరిని టీడీపీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు శుక్రవారం ప్రకటించారు. సస్పెండ్ అయిన వారిలో ప్యాపిలి మండల పరిషత్ మాజీ అధ్యక్షులు తొప్పెల శ్రీనివాసులు, డోన్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ టీఈ కేశన్నగౌడ్ ఉన్నారు. పార్టీ ఆవిర్భావం నుంచి వీరు పనిచేస్తున్నారు. డోన్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బాధ్యతలను కేఈ కుటుంబ సభ్యులకు అప్పజెప్పాలని అధిష్టానాన్ని డిమాండ్ చేస్తుండటమే గాక ప్రస్తుత టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ధర్మారం సుబ్బారెడ్డి నియామకాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. పార్టీ నియమ నిబంధనలు ఉల్లంఘించినందుకు వీరిని సస్పెండ్ చేసినట్లు అచ్చెన్నాయుడు విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఇంటి వద్దకే వైద్యం

కర్నూలు(హాస్పిటల్): రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్‌లో ప్రజల ఇంటి వద్దకే వైద్యం వస్తోందని డీఎంహెచ్‌ఓ డాక్టర్ బి. రామగిడ్డయ్య చెప్పారు. శుక్రవారం గొందిపర్లలో ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. వైద్యులకు పలు సూచనలు చేశారు. గ్రామంలో జరుగుతున్న ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని ఆయన తనిఖీ చేశారు. ఆయన వెంట వైద్యాధికారి డాక్టర్ సయ్యద్ ముక్తియార్, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఉన్నారు.

ఫెర్టిలిటీ కేంద్రాల తనిఖీ

నగరంలోని శుశృత ఫెర్టిలిటీ సెంటర్, న్యూ లైఫ్ టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్, రాధాకృష్ణ హాస్పిటల్‌లోని ఏఆర్‌టీ క్లినిక్‌ను శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ బి. రామగిడ్డయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ కోసం పై మూడు కేంద్రాలు దరఖాస్తు చేసుకున్నాయన్నారు. ఆయన వెంట కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల గైనకాలజీ హెచ్‌ఓడీ డాక్టర్ వెంకటరమణ, రేడియాలజీ హెచ్‌ఓడీ డాక్టర్ రాధారాణి, డెమో శ్రీనివాసులు, సోషియాలజిస్టు భారతి, పీసీ పీఎన్‌డీటీ మానటరింగ్ కన్సల్టెంట్ సుమలత ఉన్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION

COACHING

- APRJC, POLYCET, SHRESTA, (8&10 Classes) YASHASVI (8&10 Classes), నవోదయ సైనిక్ స్కూల్ల మొదలైన ప్రవేశ పరీక్షల కొరకు ప్రత్యేక కోచింగ్ ఇవ్వబడును. హాస్టల్ వసతి కలదు. సంప్ర: RIGHT Academy, KNL. Cell: 94939 02958 [L-799111]

PARAMEDICAL

- B.Sc Nursing,BPT& Paramedical Courses Available. DMLT, Anesthesia, Dialysis, Cardiology, Cathlab, Opthalmic. Any Inter Eligible, Tirupati, 7416478396, 7416478395. [T-495]

REAL ESTATE

PLOT FOR SALE

- కర్నూలు-నంద్యాల రోడ్డు, ఇండ్ల మధ్యలో రాగమయూరి ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ప్రక్కన "నందనందన జూబ్లిహిల్స్" నూతన వెంచర్‌లో 30x40, 30x50, 30x60 సైజు ప్లాట్లు అమ్మకానికి కలవు. 70937 77644 [L-799366]
- కర్నూలు నుండి గుత్తి రోడ్డు దగ్గర, తిరుమల గిరి టౌన్‌షిప్ నందు సర్వే నెం. 691, ప్లాటు నెం. 492లో 3 సెంట్ల స్థలం 30x45 అ॥ అమ్మకంనకు కలదు. 90522 73756, 93929 50888 [L-799121]
- ఓర్వకల్లు-శకునాల సోలార్ పార్కు ప్రక్కన 30x40 (2.75 సెంట్లు) ఓపన్ ప్లాట్లు అమ్మకానికి కలవు. సెంటు 1.10 లక్షలు మాత్రమే. సంప్ర: నితిక డెవలపర్స్ 98884 24222 [L-799117]
- కర్నూలు - ఓర్వకల్లు దగ్గర జయరాజ్ స్టీల్ ప్లాంటుకు వెళ్ళే దారిలో అతి తక్కువ ధరకు ఓపెన్ ప్లాట్లు కలవు. (30x40) స్పాట్ రిజిస్ట్రేషన్ చేసుకునే సౌకర్యం కలదు. క్రిష్ణమూర్తి - 95330 49765 [L-799364]
- కర్నూలు సిటీకి 6 కి.మీ. దూరంలో చెన్నై to సూరత్ 6 లైన్ హైవేకు అతి సమీపంలో ఎర్రచందనం ఫాం ల్యాండ్స్, 44x50 సైజు గల ప్లాట్లు అమ్మకానికి కలవు. సంప్ర: లేపాక్షి 97030 03776 [L-799191]
- 'పద్మ రెసిడెన్సీ' అపార్ట్మెంట్ టీచర్స్ కాలనీలో 26 లక్షలు మొదలు Flats & పుల్లారెడ్డి డెంటల్ కాలేజ్ దగ్గరలో 78 లక్షలలో లగ్జరీ 3BHK హౌస్ & సూదిరెడ్డిపల్లి రోడ్ సూపర్ లగ్జరీ డూప్లెక్స్ హౌస్ అమ్మకమునకు కలవు. 90145 80500 [L-799168]
- కర్నూలు-పంచలింగాల దగ్గర, స్కంద వెంచర్ డి.బ్లాక్ నందు 30x50 సైజు గల పడమర ఫేస్ ప్లాటు అమ్మకానికి కలదు. సంప్ర: 90529 59380 [L-799105]

HOUSE FOR SALE

- Kuda Approvalతో గణేష్ నగర్‌లో Padma's Residency అపార్ట్మెంట్‌లో 1,2,3 BHK Flats & పుల్లారెడ్డి డెంటల్ కాలేజ్ దగ్గరలో 77 లక్షలలో లగ్జరీ 3BHK హౌస్ & సూదిరెడ్డిపల్లి రోడ్ సూపర్ లగ్జరీ హౌస్ అమ్మకమునకు కలవు. 90143 35313 [L-799170]
- బాలాజీనగర్‌లో ఉత్తరం 7.5 సెంట్లలో 2 షాపులు, 3 కార్ల పార్కింగ్‌తో, హోమ్ థియేటర్ పెట్టుకోగల 25 అ॥ల హాలుతో 10 రూముల ఇల్లు అమ్మకానికి కలదు. నో బ్రోకర్స్ - 89198 68887 [L-799159]

TO-LET

- మహానంది మండలం, అల్లినగరం గ్రామంలో 2.5 సెంట్లలో కొత్తగా నిర్మించిన జి+1 హౌస్ అద్దెకు ఇవ్వబడును. ఆఫీస్‌లకు, బ్యాంక్‌లకు, ఫ్యామిలీస్‌కు అనుకూలం. సంప్ర: 82475 78666, 98856 10083 [L-799120]

SERVICES

- నగర ప్రజలకు శుభవార్త! కరెంట్ బిల్లులతో విసిగిపోతున్నారా. అయితే సోలార్ పవర్‌ని ఉపయోగించుకొండి. మీ కరెంట్ బిల్లుల నుండి ఉపశమనం పొందండి. తక్కువ మెయింటెనెన్స్‌తో 25 సం॥ల వరకు కరెంటు బిల్స్‌ను 90% ఆదా చేసుకొండి. కీర్తి సోలార్ పవర్ ఏజెన్సీస్. 81062 20228; 08518-254789. పని చేయుటకు వర్కర్స్ & మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. [L-799122]

BUSINESS OFFER

- అద్భుత వ్యాపార అవకాశం! గ్యాస్ ప్రమాదాలను అరికట్టే సేఫ్టీ డివైస్ ప్రమోట్ చేస్తూ రో॥ 5000/- వరకు సంపాదించే అవకాశం, ఏరియా వైజ్ ఫ్రాంఛైజీలకై సంప్ర: 9100532959 [H-797452]

ASTROLOGY

- శ్రీ వైతీశ్వరన్ కోవిల్ నాడీ జ్యోతిష్యాలయం. మీ బొటన వేలి గుర్తును బట్టి, పుట్టిన తేదీ ఆధారంగా మీ యొక్క భవిష్యత్తు చెప్పి పరిష్కారం చూపబడును. పాతబస్టాండ్, కర్నూలు. 83092 09485. [L-799360]

MARRIAGE SERVICES


- స్టార్ ముస్లిం మ్యారేజ్ బ్యూరో, నంద్యాల బిజినెస్, సాఫ్ట్‌వేర్, ప్రభుత్వ, ప్రైవేట్, టీచర్స్ బ్యాంక్, పోస్టల్, రైల్వే, పోలీస్, ఆర్మీ, డాక్టర్ సంబంధాలు కలవు. 87908 44959 (2వ సంబంధాలు కలవు) [L-799123]

WANTED

- కర్నూలులో ప్రముఖ AZMASS కన్‌స్ట్రక్షన్ కంపెనీ నందు పనిచేయుటకు అనుభవం గల సేల్స్ & మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, టెలికాలర్స్ కావలెను. సంప్ర: 90294 92949 [L-799194]
- నంద్యాల దగ్గర పాండురంగపురంలో ప్రముఖ వెంచర్‌లో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. జీ: 10 వేలు, అర్హత: 10th పాస్/ ఫెయిల్. 95817 76921, 95817 76923 [L-799363]
- SBI Life ఇన్సూరెన్స్‌లో సేల్స్ మేనేజర్లుగా ఆదోని, ఆలూరు, కౌతాళం ఏరియాలకు అభ్యర్థులు కావలెను. అర్హత: డిగ్రీ, 1 సం॥ అనుభవం. 99857 99555 [L-799118]
- జాబ్స్ : మీ గ్రామం / మీ మండలం లోనే ఉంటూ My V3 Ads కంపెనీలో పార్ట్‌టైమ్ / ఫుల్‌టైమ్ వర్క్. సంప్ర॥ G.మురళి, సెల్: 9030661651. [A-734391]
- సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ మరియు కంప్యూటర్ నాలెడ్జ్ కలిగిన పర్సనల్ సెక్రటరీ (F) ప్రముఖ కాలేజీలు, హాస్పిటల్స్, షాపింగ్ మాల్స్ నందు వర్క్ చేయుటకు సెక్యూరిటీ గార్డులు (M) కావలెను. సంప్ర: 80088 69176, 90630 64081 [L-590]
- హరేకృష్ణ హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఫ్రీ వసతి+భోజనం. జీ: 16K-18K, విజయవాడ ఫోన్: 9640528899, 9640648899 [HA-57]
- ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉంటూ పార్ట్/ఫుల్‌టైం పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలెను. జీతం: 15000+ ఇన్సెంటివ్స్. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 9059509586 [G-785861]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.



యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

నంద్యాల బ్రాంచ్ - 803791 : 3-282, బైరామల్ వీధి, నంద్యాల - 518501
ఫోన్ నం. 08514-242933, ఇమెయిల్: ubin0803791@unionbankofindia.bank

స్థిరాస్తుల అమ్మకం కోసం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(6)కు నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కోసం ఇ-వేలం అమ్మకం ప్రకటన.

ఇంతకుముందరి ఆంధ్రాబ్యాంక్, ఇప్పుడు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు తనఖాపెట్టబడిన/ ఛార్జ్‌చేయబడిన దిగువ వివరించిన స్థిరాస్తి ఇంతకుముందరి ఆంధ్రాబ్యాంక్, ఇప్పుడు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిచే నిర్మాణాత్మక స్వాధీనం చేసుకోబడినదని, దిగువ తెలిపిన ఋణగ్రహీత, గ్యారంటార్ మరియు కో-ఆబ్లిగెంట్ నుండి ఇంతకుముందరి ఆంధ్రాబ్యాంక్, ఇప్పుడు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు చెల్లించవలసిన బకాయి (పట్టికలో తెలియజేయబడింది) మొత్తం రాబట్టుకొనుటకు సదరు ఆస్తి **"ఎక్కడ ఎలా ఉన్నది", "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అదే"** ప్రాతిపదికన **11 మే 2023న సమయం 15:00 గం నుండి 16:00 గం. వరకు** విక్రయించబడునని సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా ఋణగ్రహీత(ల)కు, కో-ఆబ్లిగెంట్‌కు మరియు గ్యారంటార్(ల)కు (వివరాలు పట్టికలో తెలియజేయబడినవి) ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది. రిజర్వు ధర మరియు బయానా దిగువ పట్టికలో తెలిపిన విధంగా ఉంటాయి.

భాతా, ఋణగ్రహీత/లు, గ్యారంటార్/లు, మొ.గువారి పేర్లు: మెసర్స్ జగత్ ట్రాన్స్‌పోర్ట్, చిరునామా: ఇ.నం.8-1-65, టి.బి.రోడ్డు, ఆళ్లగడ్డ - 518543 (ఋణగ్రహీత), **మిస్ భూమా అఖిలప్రియ (మేనేజింగ్ పార్ట్‌నర్)** తండ్రి భూమా నాగిరెడ్డి (స్వర్గీయ), ఇ.నం.8-1-65, టి.బి.రోడ్డు, ఆళ్లగడ్డ - 518543, **శ్రీ బొమ్మిరెడ్డి శేషకుమార్ రెడ్డి (మేనేజింగ్ పార్ట్‌నర్)** తండ్రి బి.వి. సుబ్బారెడ్డి, ఇ.నం.1-4-52, ఎస్సీ ప్యాలన్ వీధి, ఆళ్లగడ్డ - 518543, **శ్రీ మన్నె సుబ్బారెడ్డి (పార్ట్‌నర్)** తండ్రి ఎం. పెద్ద పుల్లారెడ్డి, ఇ.నం.20-1-2, రాజీవ్‌నగర్, డోన్ - 518222, **శ్రీ అధూరి శేఖర్‌రెడ్డి (పార్ట్‌నర్)** తండ్రి ఎ. చిన్నప్పరెడ్డి, ఇ.నం.20-1-2, రాజీవ్‌నగర్, డోన్ - 518222, **మిస్ అట్ల రుక్మిణమ్మ (కొల్లేటరల్ సెక్యూరిటీ ఓనర్)** భర్త ఎ.వి. సుబ్బారెడ్డి, ఇ.నం.5-1-25, పార్థి వీధి, ఆళ్లగడ్డ - 518543, **మిస్ భూమా శివలక్ష్మమ్మ (కొల్లేటరల్ సెక్యూరిటీ ఓనర్)** భర్త భూమా వీరభాస్కర్ రెడ్డి, ఇ.నం.1-5-98, లింగమయ్య వీధి, ఆళ్లగడ్డ - 518543, **శ్రీ అట్ల వెంకట సుబ్బారెడ్డి (గ్యారంటార్)** తండ్రి ఎ. సుబ్బారెడ్డి, ఇ.నం.5-1-25, పార్థి వీధి, ఆళ్లగడ్డ - 518543

RP/ EMD/ AC No: ఆస్తి 1: నిర్మాణాత్మక స్వాధీనంలో ఉన్న ఆస్తి: మిస్ భూమా శివలక్ష్మమ్మ పేరున గల కర్నూలు జిల్లా, ఆళ్లగడ్డ టౌన్ వద్దగల సర్వే నం.574/2 పైకిలోని 3 ఎకరాల 25 సెంట్ల విస్తీర్ణం గల రెసిడెన్షియల్ సైట్. **ఆస్తి సరిహద్దులు:** తూర్పు: బి. శివలక్ష్మమ్మ భూమి, పశ్చిమం: రోడ్డు, ఉత్తరం: సోముల హరిప్రసాద్ రెడ్డి మొదలగువారి భూమి, దక్షిణం: బి. శివలక్ష్మమ్మ భూమి.

రిజర్వు ధర: రూ.5,10,50,000/- (ఐదు కోట్ల పది లక్షల యాభై వేల రూపాయలు మాత్రమే), బయానా: రూ.51,05,000/-
బిడ్ పెంపుదల: 5,00,000/-, IFSC CODE: UBIN0803791, A/C No: 03791110001680

ఆస్తి 2: నిర్మాణాత్మక స్వాధీనంలో ఉన్న ఆస్తి: అట్ల రుక్మిణమ్మ పేరున గల కర్నూలు జిల్లా, ఆళ్లగడ్డ, ఎన్‌హెచ్-18, ఏ.వి. రూరల్ వేర్‌హౌస్ ఎదురుగా, సర్వే నం.414/3సి1 వద్దగల ఎ.0.50 సెంట్ల విస్తీర్ణం గల రెసిడెన్షియల్ అర్బన్ భూమి. **ఆస్తి సరిహద్దులు:** తూర్పు: పాత కందుకూరు రోడ్డు, పశ్చిమం: వస్తాద్ రమణమ్మ భూమి, ఉత్తరం: ఏ.వి. సుబ్బారెడ్డి భూమి, దక్షిణం: ఏ.వి. సుబ్బారెడ్డి భూమి **మరియు** అట్ల రుక్మిణమ్మ పేరున గల కర్నూలు జిల్లా, ఆళ్లగడ్డ, ఎన్‌హెచ్-18, ఏ.వి. రూరల్ వేర్‌హౌస్ ఎదురుగా, సర్వే నం.419/3పైకి వద్దగల ఎ.0.50 సెంట్ల విస్తీర్ణం గల రెసిడెన్షియల్ అర్బన్ భూమి. **ఆస్తి సరిహద్దులు:** తూర్పు: ఏ.వి. సుబ్బారెడ్డి భూమి, పశ్చిమం: దూదేకుల అలీసాబ్ భూమి, ఉత్తరం: గొల్ల పక్కీరన్న భూమి, దక్షిణం: ఏ.వి. సుబ్బారెడ్డి భూమి.

రిజర్వు ధర: రూ.3,00,75,000/- (మూడు కోట్ల డెబ్బైఐదు వేల రూపాయలు మాత్రమే), బయానా: రూ.30,07,500/-
బిడ్ పెంపుదల: 3,00,000/-, IFSC CODE: UBIN0803791, A/C No: 03791110001680

ఆస్తి 3: నిర్మాణాత్మక స్వాధీనంలో ఉన్న ఆస్తి: అట్ల రుక్మిణమ్మ పేరున గల కర్నూలు జిల్లా, ఆళ్లగడ్డ, ఎస్.ఎస్. సా మిల్ ఎదురుగా, లక్ష్మీపురం వీధి, సర్వే నం.105 వద్దగల ఎ.1.00 సెంట్ల విస్తీర్ణం గల రెసిడెన్షియల్ అర్బన్ భూమి. **ఆస్తి సరిహద్దులు:** తూర్పు: ఖనిజ గుంతలు, పశ్చిమం: మన్నె రామగోవిందా రెడ్డి మరియు ఇతరుల సైట్, ఉత్తరం: దారి, దక్షిణం: కాంచన ఓబన్న భూమి **మరియు** అట్ల రుక్మిణమ్మ పేరున గల కర్నూలు జిల్లా, ఆళ్లగడ్డ, ఎస్.ఎస్. సా మిల్ ఎదురుగా, లక్ష్మీపురం వీధి, సర్వే నం.134/2 పైకి వద్దగల ఎ.0.47 సెంట్ల విస్తీర్ణం గల రెసిడెన్షియల్ అర్బన్ భూమి. **ఆస్తి సరిహద్దులు:** తూర్పు: ఖనిజ గుంతలు, పశ్చిమం: మన్నె రామగోవిందా రెడ్డి మరియు ఇతరుల సైట్, ఉత్తరం: దారి, దక్షిణం: శ్రీమతి అట్ల రుక్మిణమ్మకు చెందిన సైట్.

రిజర్వు ధర: రూ.97,00,000/- (తొంభైఏడు లక్షల రూపాయలు మాత్రమే), బయానా: రూ.9,70,000/-
బిడ్ పెంపుదల: 1,00,000/-, IFSC CODE: UBIN0803791, A/C No: 03791110001680

ఆస్తి 4: నిర్మాణాత్మక స్వాధీనంలో ఉన్న ఆస్తి: అట్ల రుక్మిణమ్మ పేరున గల ఆళ్లగడ్డ, పాలసాగరం రోడ్డు, లక్ష్మీపురం వీధి వద్దగల సర్వే నం.102లోని 41 సెంట్ల విస్తీర్ణం గల సెమీ అర్బన్ వ్యవసాయేతర భూమి. **ఆస్తి సరిహద్దులు:** తూర్పు: మాదం సుధాకర్ మరియు ఇతరుల భూమి, పశ్చిమం: కమతం చిన్నకోటయ్య భూమి, ఉత్తరం: అట్ల రుక్మిణమ్మ భూమి సర్వే నం.105, దక్షిణం: రోడ్డు.

రిజర్వు ధర: రూ.1,00,00,000/- (ఒక కోటి రూపాయలు మాత్రమే), బయానా: రూ.10,00,000/-
బిడ్ పెంపుదల: 1,00,000/-, IFSC CODE: UBIN0803791, A/C No: 03791110001680

చెల్లించవలసిన బకాయి మొత్తం: రూ.6,57,22,671.12 (ఆరు కోట్ల యాభైఏడు లక్షల ఇరవైరెండు వేల ఆరువందల డెబ్బైఒక్క రూపాయల పన్నెండు పైసలు మాత్రమే)

అక్నాలెడ్జ్‌మెంట్/ పత్రికా ప్రచురణ తేదీ (ఏది ముందైతే అది) నుండి 15 రోజుల వరకు విడిపించుకునే హక్కు కలదు

బయానా దాఖలుకు చివరి తేది 10-05-2023 సా.5.00 గం. వరకు
ఇ-వేలం తేది మరియు సమయం: 11-05-2023, 15:00 గం. నుండి 16:00 గం. మధ్య
వేలం చివరి 10 నిమిషాలలో బిడ్ వేసినట్లయితే వేలం చివరి సమయం ప్రతీసారి 10 నిమిషాలు పొడిగించబడును

అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కోసం www.unionbankofindia.co.in మరియు ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్ www.mstcecommerce.comలో ఏర్పాటుచేసిన లింకును రిఫర్ చేయగలరు.

(పైన తెలిపిన సదరు తేదీన ఇ-వేలం అమ్మకం నిర్వహణ గురించి సదరు రుణం యొక్క రుణగ్రహీత/లకు మరియు గ్యారంటార్‌కు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)/ రూల్ 9(1) క్రింద నోటీసుగా కూడా దీనిని పరిగణించబడును)

తేది: 20-04-2023 | అధీకృత అధికారి
ప్రదేశం: నంద్యాల | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

నంద్యాల బ్రాంచ్ - 803791 : 3-282, బైరామల్ స్ట్రీట్, నంద్యాల - 518 501
ఫోన్ నం. : 08514-242933, ఇ-మెయిల్ : ubin0803791@unionbankofindia.bank

స్థిరాస్తుల అమ్మకం కోసం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)కు నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కోసం ఇ-వేలం అమ్మకం ప్రకటన.

దిగువ తెలిపిన స్థిరాస్తి ఇంతకు ముందు ఆంధ్రా బ్యాంక్, ప్రస్తుతం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు తనఖాపెట్టబడినది / ఛార్జ్ చేయబడినది, ఇంతకు ముందు ఆంధ్రా బ్యాంక్, ప్రస్తుతం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారిచే నిర్మాణాత్మకంగా స్వాధీనం చేసుకోబడినది, అది రుణగ్రహీత, గ్యారంటార్ మరియు కో-ఆబ్లిగెంట్ ఇంతకుముందు ఆంధ్రా బ్యాంక్ ప్రస్తుతం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు బకాయిపడిన మొత్తాన్ని (టేబుల్‌లో తెలియజేయబడింది) రాబట్టుకొనుటకు **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే", "ఉన్నది ఉన్నట్లుగా" మరియు "అక్కడ ఏమున్నదో అదే"** ప్రాతిపదికన **11 మే, 2023న 15.00 గంటల నుండి 16.00 గంటల వరకు** విక్రయించబడునని సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత(లు), కో-ఆబ్లిగెంట్ మరియు గ్యారంటార్(లు) (వివరాలు టేబుల్‌లో తెలియజేయబడినవి)కు ఇందుమూలంగా తెలియజేయడమైనది. రిజర్వు ధర మరియు బయానా డిపాజిట్ దిగువ టేబుల్‌లో తెలియజేయబడినవి.

భాతా, రుణగ్రహీత/లు, గ్యారంటార్/లు మొ॥వారి పేర్లు : **మెసర్స్ జగత్ మిల్క్ డెయిరీ,** చిరునామా : సర్వే నం. 66/1, కందుకూర్ రోడ్, ఆళ్ళగడ్డ - 518 543, **(1) Ms. భూమా అఖిల ప్రియ (మేనేజింగ్ పార్ట్‌నర్),** తండ్రి భూమా నాగిరెడ్డి (లేట్), ఇ.నం. 8-1-65, టిబి రోడ్, ఆళ్ళగడ్డ - 518 543, **(2) శ్రీ భూమా జగత్ విఖ్యాత్‌రెడ్డి (పార్ట్‌నర్),** తండ్రి భూమా నాగిరెడ్డి (లేట్), ఇ.నం. 8-1-65, టిబి రోడ్, ఆళ్ళగడ్డ - 518 543, **(3) శ్రీ భూమా బ్రహ్మానందరెడ్డి (గ్యారంటార్),** తండ్రి బి. శేఖర్ రెడ్డి, ఫ్లాట్ నం. 38, డి.నం. 29/338-హెచ్ఎ5-1, సర్వే నం. 661/8ఎఫ్, తులసి వనం, సరస్వతీ నగర్, నంద్యాల - 518 501, **(4) Ms. భూమా శివలక్ష్మమ్మ (కొల్లేటరల్ సెక్యూరిటీ యజమాని),** భర్త భూమా వీర భాస్కర్‌రెడ్డి, ఇ.నం. 1-5-98, లింగమయ్య స్ట్రీట్, ఆళ్ళగడ్డ - 518 543, **(5) Ms. భూమా నారాయణమ్మ (కొల్లేటరల్ సెక్యూరిటీ యజమాని),** భర్త భూమా వీరశేఖర్‌రెడ్డి (లేట్), ఇ.నం. డి.నం. 1-8-19, మెయిన్ రోడ్, ఆళ్ళగడ్డ - 518 543, **(6) Ms. కాటసాని జయమ్మ (గ్యారంటార్),** భర్త కాటసాని రామిరెడ్డి, ఇ.నం. 9 115, ముత్తుమియా స్ట్రీట్, బనగానపల్లి, **(7) Ms. శీలం పద్మావతమ్మ (కొల్లేటరల్ సెక్యూరిటీ యజమాని),** భర్త ఎన్. నరసింహారెడ్డి, లింగమయ్య స్ట్రీట్, ఆళ్ళగడ్డ - 518 543, **(8) భూమా నాగమౌనికా రెడ్డి (బి.వి. నాగిరెడ్డి మరియు బి. శోభారాణి యొక్క న్యాయ వారసురాలు),** తండ్రి భూమా నాగిరెడ్డి (లేట్), ఇ.నం. 8-1-65, టిబి రోడ్, ఆళ్ళగడ్డ - 518 543, **(9) భూమా లక్ష్మీదేవమ్మ (కొల్లేటరల్ సెక్యూరిటీ యజమాని),** భర్త బి.వి. ప్రతాప్‌రెడ్డి, డి.నం. 1-8-19, మెయిన్ రోడ్, ఆళ్ళగడ్డ - 518 543.

విక్రయించబడే స్థిర సెక్యూర్డ్ ఆస్తుల వివరణ

1) మెసర్స్ జగత్ మిల్క్ డెయిరీ పేరున కలిగి ఉండి ఆళ్ళగడ్డ, కందుకూర్ రోడ్, ఇండోర్ స్టేడియం ప్రక్కన, సర్వే నం. 66/1లోని ఎ. 1.94 సెంట్ల విస్తీర్ణం గల ఫ్యాక్టరీ భూమి యావత్తు. **ఆస్తి సరిహద్దులు :** తూర్పు : కానాల సీతామహాలక్ష్మమ్మ భూమి, పశ్చిమం : మెసర్స్ జగత్ బఫెల్లో ఫామ్‌కు విక్రయించిన సర్వే నం. 66/1లోని భూమి, ఉత్తరం : రోడ్, దక్షిణం : భూమా వీరనాగిరెడ్డికి విక్రయించిన సర్వే నం. 73లోని భూమి.
రిజర్వు ధర : రూ. 374.00 (మూడు కోట్ల డెబ్బై నాలుగు లక్షల రూపాయలు మాత్రమే)
బయానా : రూ. 37,40,000/; బిడ్ ఇంక్రిమెంట్ : రూ. 3,50,000/-; IFSC CODE : UBIN0803791, A/c. No. 03791110001680

2) లేట్ శోభా నాగిరెడ్డి (శోభా నాగిరెడ్డి యొక్క న్యాయ వారసులు : 1) బి. అఖిల ప్రియ, 2) బి. నాగ మౌనికా రెడ్డి మరియు 3) బి. జగత్ విఖ్యాత్ రెడ్డి పేరున కలిగి ఉండి ఆళ్ళగడ్డ, కందుకూర్ రోడ్, జగత్ బఫెల్లో ఫామ్ దగ్గర, ఎ. 1.08 సెంట్ల విస్తీర్ణం గల సర్వే నం. 75/3 మరియు ఎ. 0.13 విస్తీర్ణం గల 75/1 వద్ద గల ఎ. 1.08 సెంట్లు + ఎ. 0.13 సెంట్లు (ఎ. 1.08 సెంట్లు + ఎ. 0.13 సెంట్లు) విస్తీర్ణం గల నివాస సెమీ అర్బన్ భూమి. **ఆస్తి సరిహద్దులు :** రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నం. 580/1996 ఎస్ఆర్ఓ ఆళ్ళగడ్డ ప్రకారం, డాక్యుమెంట్‌లో ఎటువంటి సరిహద్దులను పేర్కొనలేదు, అందులో పెద్దచేను పూర్తి. 19.03.2018 తేదీ కలిగి ఉండి జి. శివరామకృష్ణ నుండి పొందిన మదింపు రిపోర్ట్ ప్రకారం పూర్తి విస్తీర్ణంలో సరిహద్దులను పేర్కొనలేదు కనుక పి.ఎస్. మహబూబ్ భాషా నుండి పొందిన 26.10.2020 తేదీ గల న్యాయ సలహాలో రిజిస్టర్డ్ సేల్ డీడ్‌లో ఎటువంటి సరిహద్దులను పేర్కొనలేదు.
రిజర్వు ధర : రూ. 97.75 లక్షలు (తొంభై ఏడు లక్షల డెబ్బై ఐదు వేల రూపాయలు మాత్రమే)
బయానా : రూ. 9,77,500/; బిడ్ ఇంక్రిమెంట్ : రూ. 95,000/-; IFSC CODE : UBIN0803791, A/c. No. 03791110001680

3) 1. భూమా లక్ష్మీ దేవమ్మ, 2. భూమా నారాయణమ్మ, 3. భూమా శివలక్ష్మమ్మ, 4. శీల పద్మావతమ్మ, లేట్ బి.వి. నాగిరెడ్డి మరియు లేట్ శోభా నాగిరెడ్డి యొక్క న్యాయ వారసులు : 5. భూమా అఖిల ప్రియ, 6. భూమా నాగమౌనికా రెడ్డి, 7. భూమా జగత్ విఖ్యాత్‌రెడ్డి పేరున కలిగి ఉండి ఆళ్ళగడ్డ, కందుకూర్ రోడ్, 170/ఎ, 356/ఎ, 170/బి, డి.నం. 9-15-24లో గల 84.55 సెంట్ల (4092.22 చ.గ.లు) విస్తీర్ణం గల నివాస సెమీ అర్బన్ భూమి మరియు అందులో 13351 చ.అ.ల విస్తీర్ణం గల "భవానీ ఎ/సి" సినిమా థియేటర్ బిల్డింగ్. **ఆస్తి సరిహద్దులు :** తూర్పు : ఎద్దుల సరోజమ్మ భూమి, మరియు అమెచే వదిలిపెట్టబడిన రోడ్, పశ్చిమం : ఎస్.లింగందిన్నె రోడ్డు, ఉత్తరం : కెనాల్ పోరంబోకు సైట్, దక్షిణం : రాస్తా.
రిజర్వు ధర : రూ. 419.50 లక్షలు (నాలుగు కోట్ల పంతొమ్మిది లక్షల యాభై వేల రూపాయలు మాత్రమే)
బయానా : రూ. 41,95,000/; బిడ్ ఇంక్రిమెంట్ : రూ. 4,20,000/-; IFSC CODE : UBIN0803791, A/c. No. 03791110001680

4) లేట్ భూమా నాగిరెడ్డి (భూమా నాగిరెడ్డి యొక్క న్యాయ వారసులు : 1. బి. అఖిల ప్రియ, 2. బి. నాగమౌనికా రెడ్డి, 3. బి. జగత్ విఖ్యాత్‌రెడ్డి) పేరున కలిగి ఉండి ఆళ్ళగడ్డ గ్రామ పరిధిలోని సర్వే నం. 73లో ఎ. 6.17 సెంట్ల విస్తీర్ణం గల సెమీ అర్బన్ నివాస సైట్. **ఆస్తి సరిహద్దులు :** తూర్పు : కానాల శీతామహాలక్ష్మమ్మ భూమి, పశ్చిమం : రాస్తా, ఉత్తరం : సర్వే నం. 66/1లోని భూమి, దక్షిణం : వంక.
రిజర్వు ధర : రూ. 316.00 లక్షలు (మూడు కోట్ల పదహారు లక్షల రూపాయలు మాత్రమే)
బయానా : రూ. 31,60,000/; బిడ్ ఇంక్రిమెంట్ : రూ. 3,15,000/-; IFSC CODE : UBIN0803791, A/c. No. 03791110001680

5) మెసర్స్ జగత్ బఫెల్లో ఫామ్ పేరున కలిగి ఉండి సర్వే నం. 66/1 - ఎ. 4.37 సెంట్లు, ఆళ్ళగడ్డ గ్రామ పరిధిలో ఉన్న సెమీ అర్బన్ నివాస భూమి. **ఆస్తి సరిహద్దులు :** తూర్పు : మెసర్స్ జగత్ మిల్క్ డెయిరీకి విక్రయించిన సర్వే నం. 66/1లోని భూమి, పశ్చిమం : పీరల్ మన్యం భూమి మరియు చిట్టెపు శకుంతల భూమి, ఉత్తరం : పీర్ల మన్యం భూమి మరియు భూమా వీరనాగిరెడ్డి భూమి, దక్షిణం : సర్వే నం. 73లోని భూమి.
రిజర్వు ధర : రూ. 465.00 లక్షలు (నాలుగు కోట్ల అరవై ఐదు లక్షల రూపాయలు మాత్రమే)
బయానా : రూ. 46,50,000/; బిడ్ ఇంక్రిమెంట్ : రూ. 4,50,000/-; IFSC CODE : UBIN0803791, A/c. No. 03791110001680

6) భూమా శివలక్ష్మమ్మ పేరున కలిగి ఉండి ఆళ్ళగడ్డ టౌన్, ఎస్ఆర్‌బిసి కాలనీ దగ్గర, ఎన్‌హెచ్-18, సర్వే నం. 574/1, 574/2లో గల ఎ. 3.04 సెంట్ల విస్తీర్ణం గల నివాస సెమీ అర్బన్ సైట్లు. **ఆస్తి సరిహద్దులు :** తూర్పు : రోడ్డు, పశ్చిమం : అదే సర్వే నంబర్లలోని తనఖా పెట్టిన వ్యక్తి యొక్క భూమి, ఉత్తరం : అదే సర్వే నంబర్లలోని తనఖా పెట్టిన వ్యక్తి యొక్క భూమి, దక్షిణం : ఆకుల రవీంద్ర బాబు మరియు ఇతరుల భూమి.
రిజర్వు ధర : రూ. 424.00 లక్షలు (నాలుగు కోట్ల ఇరవై నాలుగు లక్షల రూపాయలు మాత్రమే)
బయానా : రూ. 42,40,000/; బిడ్ ఇంక్రిమెంట్ : రూ. 4,20,000/-; IFSC CODE : UBIN0803791, A/c. No. 03791110001680

7) భూమా శివలక్ష్మమ్మ పేరున కలిగి ఉండి ఆళ్ళగడ్డ టౌన్ వద్ద గల సర్వే నం. 574/1, 574/2లో గల ఎ. 2.40 సెంట్ల విస్తీర్ణం గల నివాస సెమీ అర్బన్ సైట్లు. **ఆస్తి సరిహద్దులు :** తూర్పు : రోడ్డు, పశ్చిమం : గుంటలు (ditches), ఉత్తరం : ఆకుల చిన్న శ్రీనివాసులు భూమి, దక్షిణం : దరఖాస్తుదారు భూమి.
రిజర్వు ధర : రూ. 353.00 లక్షలు (మూడు కోట్ల యాభై మూడు లక్షల రూపాయలు మాత్రమే)
బయానా : రూ. 35,30,000/; బిడ్ ఇంక్రిమెంట్ : రూ. 3,50,000/-; IFSC CODE : UBIN0803791, A/c. No. 03791110001680

రుణ బకాయి : రూ. 12,69,09,255.83 (పన్నెండు కోట్ల అరవై తొమ్మిది లక్షల తొమ్మిది వేల రెండు వందల యాభై ఐదు రూపాయల ఎనభై మూడు పైసలు మాత్రమే)

ఎక్నాలెడ్జ్‌మెంట్ / పత్రికా ప్రచురణ తేది ఏది ముందు అయితే ఆ తేదీ నుండి 15 రోజుల వరకు విడిపించుకునే హక్కు కలదు.

బయానా దాఖలు కోసం ఆఖరి తేది : 10.05.2023న సా. 5.00 గం.ల వరకు
ఇ-వేలం తేదీ మరియు సమయం : 11.05.2023న 15.00 గం.ల నుండి 16.00 గం.ల మధ్య.
వేలం ముగింపు సమయం వేలం చివరి పది నిమిషాలలో బిడ్ వేస్తే ప్రతిసారి 10 నిమిషాలు పొడిగించబడుతుంది.

అమ్మకం యొక్క వివరమైన నియమ నిబంధనల కోసం www.unionbankofindia.co.in, ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్ www.mstcecommerce.comలో ఏర్పాటు చేసిన లింక్‌ను రిఫర్ చేయండి.

(పైన తెలిపిన తేదీన ఇ-వేలం అమ్మకం నిర్వహించుట గురించి సదరు రుణం యొక్క రుణగ్రహీత/లు మరియు గ్యారంటార్‌కు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6), రూల్ 9(1) క్రింద దీనిని నోటీసుగా కూడా భావించవలెను)

తేది : 20.04.2023 | అధీకృత అధికారి
ప్రదేశం : నంద్యాల | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా